ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

**Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.**
**A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026**

# షేక్ ఖాజావలి - వేడుకోలు కావ్యం - మానవీయ విలువలు

**బల్లంకి రాజశేఖర్[1]**

పరిశోధక విద్యార్థి,తెలుగుశాఖ,ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

చరవాణి : 87903 00013

పర్యవేక్షకులు :

**ఆచార్య జర్రా అప్పారావు[2]**

తెలుగు ప్రొఫెసర్,తెలుగు శాఖ,ఆంధ్ర విశ్వకళాపరిషత్

Received: 25/05/2026
Article Accepted: 10/06/2026
Published Online: 12/06/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.2.181

**సారాంశం**

షేక్ ఖాజావలి రచించిన "వేడుకోలు" కావ్యం భక్తి, మానవతావాదం మరియు సామాజిక చైతన్యాల సమ్మేళనంగా నిలుస్తుంది. ఈ కావ్యంలో కవి తన ఉపాస్య దైవమైన అల్లాహ్‌ను ప్రార్థిస్తూ సమాజంలో సత్యం, అహింస, ధర్మం, వినయం, శాంతి వంటి మానవీయ విలువలు వికసించాలని ఆకాంక్షించారు. సమాజంలో పెరుగుతున్న అవినీతి, అన్యాయం, ఆస్తి వివాదాలు, కుటుంబ విభేదాలు, రైతుల దుస్థితి, పర్యావరణ సంక్షోభం వంటి సమస్యలను కవి పద్యరూపంలో ఆవిష్కరించారు. సత్యమార్గంలో నడిచే వ్యక్తులు ఎదుర్కొనే కష్టాలను, పాపకారులు అనుభవించే సౌఖ్యాలను ప్రశ్నిస్తూ దైవ న్యాయాన్ని కవి నిలదీశారు. అహంకారాన్ని నిరసిస్తూ వినయానికి ప్రాధాన్యం ఇచ్చారు. కుటుంబ బంధాల పరిరక్షణ, తల్లిదండ్రుల పట్ల గౌరవం, పరస్పర ప్రేమ, సామాజిక బాధ్యత వంటి విలువలను కవి బలంగా ప్రతిపాదించారు. భక్తి భావనతో పాటు సమాజంలోని రుగ్మతలను సవరించాలనే ఆకాంక్ష ఈ కావ్యానికి ప్రధాన లక్షణంగా నిలుస్తుంది. ఈ పరిశోధన వ్యాసం "వేడుకోలు" కావ్యంలో ప్రతిఫలించిన మానవీయ విలువలను విశ్లేషించి, సమకాలీన సమాజానికి వాటి ప్రాసంగికతను పరిశీలిస్తుంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

**కీలక పదాలు:** వేడుకోలు కావ్యం,షేక్ ఖాజావలి,మానవీయ విలువలు,సామాజిక చైతన్యం,భక్తి సాహిత్యం

## 1. కవి పరిచయం:

సాహిత్యం ఒక ఝరి. సుగంధాల సుడి. అది అమ్మ పాల ఉగ్గు లాగా జీర్ణించుకున్న ఒక మంచి కవితా ప్రయాణం. ఆయనొక ఉషస్సు, కళల వలల సేద్యగాడు. కమ్మని పిల్ల తెమ్మరలాగా పద్య కుసుమాలను పూజించడం తెలుసు. సన్నని సెలయేరులాగా కవితా గానం చేయడం తెలుసు ఇదిగో ఇక్కడే ఆ కవీశ్వరునిలోని నూతన భావావిష్కరణ ఉదయించింది.

'షేక్ ఖాజావలి' గారు గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం, కండ్రిక గ్రామంలో 1954 వ సంవత్సరంలో జూన్ 8వ తేదీన, తన తండ్రి అయిన శ్రీ షేక్ మేరా సాహెబ్, తల్లి హుసన్ బి లకు మొదటి మగ సంతానంగా జన్మించారు.

ఖాజావలి ప్రాథమిక విద్య అంతా స్వగ్రామం అయిన కండ్రిగలోని ఆర్.సి.ఎం. పాఠశాలలో జరిగింది. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గుంటూరు జిల్లాలోని నుదురుపాడులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు.

1971 లో నరసరావుపేటలోని బరంపేటలో ఉన్న శ్రీరామ కృష్ణ ఓరియంటల్ కళాశాలలో భాషాప్రవీణ తెలుగులో చేరారు.

ఖాజావలి గారికి 1979లో ఖాతుంబితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు జన్మించారు. ఈయన సుమారుగా 30 సం॥రాలు తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తూ తెలుగు సాహిత్యం పట్ల అభిమానంతో కవితలు, వ్యాసాలు, పద్యాలు రాసేవారు.

ఈయన చేసిన సాహిత్య కృషికిగాను పురస్కారాలు, సన్మానాలు చేయడం జరిగింది. అందులో కొన్ని: 1) 2015లో తెలుగు భాషా దినోత్సవం గుంటూరు వారు పురస్కారం.

2) 2016లో గుంటూరు రచయితల సంఘంచే గిడుగు రామమూర్తి పురస్కారం.

3) 2019లో నవ్యాంధ్ర రచయితల సంఘం విజయవాడ వారిచే సన్మానం.

## 2. వేడుకోలు కావ్యం పరిచయం :

షేక్ ఖాజావలి గారు రచించిన 'వేడుకోలు' పద్య కావ్యం భక్తి, సామాజిక స్పృహ మరియు మానవీయ విలువల సమ్మేళనం. 'వేడుకోలు' అంటే వేడుకోవడం లేదా ప్రార్థించడం అని అర్థం. కవి ఈ కావ్యంలో మానవులను కాకుండా, తన ఉపాస్య దైవమైన అల్లాహ్‌ను ప్రార్థించారు. సమాజంలో సత్యం, ధర్మం, అహింస, శాంతి వంటి మానవత్వపు విలువలను మొక్కలుగా నాటాలని, అవి పెరిగి పెద్దవి కావాలని కవి భగవంతుడిని కోరుకున్నారు. ఈ ప్రయత్నంలో అడ్డుపడే 'చీడపురుగులను' (దుర్గుణాలను లేదా దుష్టశక్తులను) ఏరివేయమని ఆయన వేడుకున్నారు.

నేటి ఆధునిక యుగంలో మనిషి పరుగుల జీవితంలో పడి ఆధ్యాత్మిక చింతనకు సమయం లేకుండా పోయిందని కవి ఆవేదన వ్యక్తం చేశారు. కష్టాలు వచ్చినప్పుడు మాత్రమే దేవుడిని తలచుకోవడం, తీరా ఆపదలు తొలగగానే మరిపోవడం వంటి మానవ స్వభావాన్ని ఆయన ఎత్తి చూపారు. లోకంలో పాపాలు చేసే వారు సుఖంగా ఉండటం, పుణ్యాత్ములు లేదా భక్తులు కష్టాలు పడటం పట్ల కవి భగవంతుడిని ప్రశ్నించారు. సత్య మార్గంలో నడిచే తనను ఎందుకు కష్టాల రొంపిలోకి నెడుతున్నావని, ఈ పరీక్షలు ఇంకెన్నాళ్ళని దైవాన్ని నిలదీశారు. సమాజంలోని అవినీతి, లంచగొండితనం, మరియు భూకబ్జాల గురించి కవి ప్రస్తావించారు. ఆస్తి కోసం అన్నదమ్ములు, బంధువుల మధ్య వచ్చే గొడవలు మరియు విడిపోయే కుటుంబాల పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ద్వంద్వ నీతిని, కుట్రలను నిరసించారు.

'వరుణునకు వేడుకోలు' లో వర్షం కురిపించి ధరణిని కాపాడమని వరుణ దేవుని ప్రార్థించారు. అలాగే 'ఓ తరి నా మాట వినుమా!' అనే భాగంలో పర్యావరణ పరిరక్షణ గురించి, అడవుల నరికివేత వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. సుఖదుఃఖాలు, లాభనష్టాలు అన్నీ దైవ నిర్ణయాలని, మనం చేసే కర్మానుగుణంగానే ఫలితాలు ఉంటాయని కవి పేర్కొన్నారు. అహంకారం ఉన్నవారిని దైవం అణచివేస్తాడని, వినయంతో ఉండేవారికి మంచి జీవితాన్ని ప్రసాదిస్తాడని ఆయన విశ్వాసం. ఈ కావ్యం భగవంతునిపై అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటిస్తూనే, సమాజంలోని రుగ్మతలను కడిగివేయాలని కోరుకునే ఒక ఆర్తనాదంలా ఈ కావ్యం కనిపిస్తుంది.

**3. మానవీయ విలువల స్థాపన :**

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

షేక్ ఖాజావలి గారు రచించిన 'వేడుకోలు' కావ్యం సమాజంలో మానవీయ విలువల స్థాపన కోసం భగవంతుని చేసే ఒక ఆర్తనాదంగా కనిపిస్తుంది. ఈ కావ్యంలో మానవీయ విలువలు ఏ విధంగా వివరించబడ్డాయో కింద లోతుగా చూడవచ్చు.

**3.1 సత్యం - అహింస:**

కవి తన జీవితంలో సత్య మార్గంలో (సత్య పథంబు) నడుస్తూ, ఎవరికీ హాని చేయకుండా, హత్య ప్రవృత్తి లేకుండా జీవించాలని కోరుకున్నారు. సమాజంలో కూడా ఇటువంటి విలువలనే మొక్కలుగా నాటాలని, ఆ ప్రయత్నంలో అడ్డుపడే దుర్గుణాలనే చీడపురుగులను ఏరివేయాలని ఆయన భగవంతుడిని వేడుకున్నారు.

"ఉ॥ బాధల గుండ మందు నను పాపిగ ద్రోసితి జాలి లేకయే
వేదన బొందు మం చిలను విర్విగ క్లేశము గూర్చె తేలనో
మోదము నొందు భాగ్యమును ముద్దను గూర్చక శిక్ష యేలనో
శోధన జేయ నించుకయు శోభల జీవన మీయ కుంటివే."

అంటూ, కనీసం జాలి కూడా లేకుండా నన్ను బాధలనే గుండంలోకి పాపిలాగా నెట్టివేశావు. ఈ లోకంలో నేను వేదన అనుభవించేలా ఎందుకు ఇన్ని క్లేశాలు (కష్టాలు) కల్పిస్తున్నావో తెలియడం లేదు. నాకు సంతోషాన్ని, అదృష్టాన్ని, ప్రేమను ఇవ్వకుండా ఇలా శిక్షించడం ఎందుకు? నా జీవితాన్ని శోధించడమే (పరీక్షించడమే) తప్ప, కనీసం కాస్తయినా శుభప్రదమైన, ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడం లేదు.

"ఉ॥ సత్య పథంబునం జనుచు జక్కగ నిండు మనంబు తోడనే
నిత్యము నిన్ను వేడుచును నెయ్యము బంచి చరించు చుంటి నే
హత్య ప్రవృత్తినిన్ జనక నచ్చెరు వొందెడి జీవ నావలో
ముత్యపు మార్గమున్ నడువ ముప్పుల రొంపిని దింపుటేలనో."

అంటూ, నేను ఎప్పుడూ సత్య మార్గంలోనే నడుస్తున్నాను. నిండు మనస్సుతో నిన్నే ప్రార్థిస్తూ, అందరితో స్నేహంగా మెలుగుతున్నాను. ఎవరికీ కీడు చేయాలనే ఆలోచన (హత్య ప్రవృత్తి) లేకుండా నా జీవన నవను నడుపుతున్నాను. ఇంతటి ముత్యం లాంటి పవిత్ర మార్గంలో

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

నేను సాగుతుంటే, నన్ను ఇలా కష్టాల ఊబిలోకి (ముప్పుల రొంపి) తోటటయ్యడం నీకు ధర్మమేనా?

"కం॥ పాపము జేసిన వాడిల
పాపిగ శిక్షల బడకనె బాగుగ యెదుగన్
పాపము జేయని వారల
కోపము జూపియు మరి మరి గూల్చుట యేలో!"

అంటూ, లోకంలో పాపాలు చేసిన వాడు పాపిగా శిక్ష అనుభవించకుండానే చాలా బాగుగా ఎదుగుతున్నాడు. కానీ, ఏ పాపమూ చేయని వారిపై మాత్రం కోపం చూపిస్తూ, వారిని మాటిమాటికీ కష్టాల పాలు చేస్తూ పడగొట్టడం ఎందుకు? (ఇది లోకరీతిలోని వైపరీత్యాన్ని ప్రశ్నిస్తోంది).

**3.2 వినయం - అహంకార రాహిత్యం:**

మనిషి తన విజయాలకు అహంకరించకూడదని కవి హెచ్చరించారు. అహంకారంతో ఉండేవారిని దైవం కృంగదొక్కుతాడని, అదే వినయవిధేయతలతో ఉండేవారికి మంచి జీవితాన్ని ప్రసాదిస్తాడని మూలాల్లో పేర్కొనబడింది. గర్వంతో విర్రవీగే వారిని దైవం ఏదో ఒక రూపంలో శిక్షిస్తాడని కవి హెచ్చరించారు.

"తే॥ రూప రేఖలు లేనట్టి కాపు వంట
కోరి వేడిన జనులకు కోర్కె దీర్చి
అందమైన జీవనములో హాయి నిచ్చి
కాచి గాపాడకే యిల గాల్చు టేల."

అంటూ, రూపురేఖలు లేని ఒక అదృశ్య శక్తిలా (దైవమా లేదా ప్రకృతివా) ఉండి లోకాన్ని కాపాడే ఓ దైవమా! నిన్ను నమ్ముకుని, కోరి వేడుకున్న ప్రజల కోర్కెలు తీర్చి, వారికి అందమైన, ప్రశాంతమైన జీవితాన్ని ఇచ్చి కాపాడాల్సింది పోయి.. ఇలా కష్టాల పాలెందుకు చేస్తున్నావు? మమ్మల్ని ఇలా ఎందుకు దహిస్తున్నావు? అలాగే --

"ఆ॥ వరద నీటి లోన పంట పొలము లన్ని

మునిగి పోయి పైరు మురిగి పోయె
ఆరుగాల శ్రమయు నంతయు నావిరౌ
వింత జాతు దైవ వేడ్క యేమి?"

అంటూ, వరద నీటిలో పంట పొలాలన్నీ మునిగిపోయాయి. పండాల్సిన పైరు కాస్తా నీళ్లలో నానుతూ కుళ్లిపోయింది. రైతు ఎంతో కష్టపడి, రేయింబవళ్లు శ్రమించి పండించిన పంట అంతా ఆవిరైపోయింది. ఇదంతా చూస్తుంటే.. దేవుడికి ఇదొక వింత ఆటలా, వేడుకలా ఉందా? అనిపిస్తోంది.

"తే॥ తడిసి పోయిన ధాన్యమ్ము ధరలు లేక
కొనెడి షావుకారులు లేక కుంటు బడిన
మానసిక వేద నందున మ్రగ్గి పోయి
ఆత్మహత్యకు బాల్పడి ఆహుతాయ్."

అంటూ, నీటిలో తడిసిపోయిన ధాన్యానికి గిట్టుబాటు ధర రావడం లేదు. ఆ ధాన్యాన్ని కొనే వ్యాపారులు (షావుకారులు) కరువయ్యారు. దీనివల్ల రైతు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నాడు. ఆ బాధను తట్టుకోలేక, దిక్కుతోచని స్థితిలో చివరకు ఆత్మహత్యలకు పాల్పడి ప్రాణాలు కోల్పోతున్నాడు.అలాగే

"ఉ॥ ఎంతటి గొప్ప వాడయిన యింగిత జ్ఞానము నుండి నంతటన్
సంతత కీర్తినిం బడసి సంబర సౌఖ్యము లందు చుండులే
గంతులు వేయుచున్ నరుడ గర్వము తోడ చరించు చుండియున్
సంతస మందు చుండినను సత్వర బాధల దించ హంబునన్."

అంటూ, మనిషి ఎంతటి గొప్పవాడైనా, తన విజ్ఞానంతో, తెలివితేటలతో నిరంతరం కీర్తిని, సుఖసంతోషాలను పొందుతూ ఉండవచ్చు. గర్వంతో లోకంలో విర్రవీగుతూ సంతోషంగా గడపవచ్చు. కానీ, ప్రకృతి వైపరీత్యాలు లేదా దైవం తలచుకుంటే.. ఆ సంతోషమంతా ఒక్క క్షణంలో మాయమై, తీవ్రమైన బాధలు చుట్టుముడతాయని ఈ పద్యం హెచ్చరిస్తోంది.

3.3 కుటుంబ -సామాజిక విలువలు:

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

నేటి కాలంలో ఆస్తి కోసం అన్నదమ్ములు, భార్యాపిల్లలు, బంధువుల మధ్య తలెత్తుతున్న గొడవలను కవి తీవ్రంగా ఖండించారు. తల్లిదండ్రులను గౌరవించడం, వారిని ఆదరించడం ఒక ముఖ్యమైన మానవీయ విలువని ఆయన గుర్తు చేశారు.

"ఆ॥ ఆస్తి కొరకు జనులు హత్యలు జేతురు
అన్న దమ్ములైన ఆలి యైన
బంధు వర్గమైన పంపకాల యెడల
భేద భావ ముందు భేద మేల?"

ఆస్తి కోసం మనుషులు ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడటం లేదు. తోడబుట్టిన అన్నదమ్ములైనా, భార్యాభర్తలైనా, బంధువులైనా సరే.. ఆస్తుల పంపకాలు వచ్చేసరికి వారి మధ్య భేదభావాలు తలెత్తుతున్నాయి. కలిసి ఉండాల్సిన చోట ఈ విభేదాలు ఎందుకు?

"తే॥ గొడవ కొట్లాట పోరున గొల్లు మనుచు
తల్లిదండ్రులు పిల్లలు తన్ను కొనుచు
విడి విడివిగను జీవించ వెడలి పోవ
సంబరం బార నీ కిది సబబు అగునె?"

ఆస్తుల గొడవలతో కుటుంబాల్లో నిత్యం కలహాలు రేగుతున్నాయి. కన్నవారు, పిల్లలు ఒకరినొకరుకొట్టుకుంటూ, విడివిడిగా బతుకుతూ దూరమైపోతున్నారు. ఇలా అందరూ గొల్లుమంటూ విడిపోవడం నీకు (విధికి లేదా దైవానికి) సంతోషాన్నిస్తుందా? ఇది నీకు న్యాయమేనా?

"ఉ॥ పచ్చని కాపురంబు లిల బంగారు జీవన మందు చుండగా
మచ్చిక మీరగా జనులు మానస మోదము నొందు చుండగా
నచ్చిన భోగభాగ్యముల నవ్వపు గమ్యము చేరుచుండగా
చిచ్చును రేపియున్ విధియు జిక్కుల బంపియు చంపుటేలనో?"

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

పచ్చని సంసారాలు, బంగారు లాంటి జీవితాలలతో ప్రజలు ఎంతో అన్యోన్యంగా, సుఖసంతోషాలతో గడుపుతున్న వేళ.. ఉన్నట్టుండి వారి మధ్య విధి చిచ్చు పెడుతోంది. సంతోషంగా ఉన్న వారినికష్టాల్లోకి నెట్టి, చావుని ప్రసాదించడం ఏ రకమైన న్యాయం?

"ఉ॥ సంబర మందునుండి యును చక్కని చిక్కని యాన మందునన్
అంబర మందు దేలుచును హాయిని బొందుచు నుండ నంతటన్
అంబర మందునుం డిలకు నబ్బుర మందగ దించి వేసియున్
సంబర మంత గూల్చియును చావును ఇచ్చుట న్యాయ"

అంటూ, ఆకాశంలో తేలుతున్నంత ఆనందంలో, ఎంతో ఉత్సాహంగా ప్రయాణిస్తున్న సమయంలో.. ఒక్కసారిగా ఆ సంబరాన్ని ఆవిరి చేసి, వారిని నేలకూల్చి మరణాన్ని ఇవ్వడం ధర్మమేనా? అప్పటివరకు ఉన్న సంతోషాన్ని దూరం చేసి చావుని ఇవ్వడం ఎంతవరకు సమంజసం? అంటూప్రశ్నించారు.

అలాగే ఆస్తి కోసం తల్లిదండ్రులను బయటకు గెంటివేసే మనస్తత్వాన్ని ఆయనతప్పుబట్టారు. చాలా ఆర్తితో, సామాజిక స్పృహతో కూడిన పద్యాలివి. సమాజంలో నేడు కనిపిస్తున్న అవినీతి, ఆస్తి పాస్తుల కోసం విచక్షణ మరచి కొట్టుకుంటున్న బంధాలు, విధి ఆడే వింతనాటకాలను తెలియజేశారు.

"ఉ॥ వ్యాధుల రోదనం దగను బాధల బంపెడి దోషి గూల్చగన్
సాధు జనంబు నెల్లరిని జక్కగ చిక్కుల హాని గూర్చుటన్
గాథల కీర్తి వంతులను కష్టము జేసెడి వారు వీ రసన్
భేదపు భావనం గనక పేరిమి జంపుట న్యాయ మేలగున్."

అంటూ, లోకంలో రోగాలతో ఏడిపించే వారిని, ఇతరులకు బాధలు కలిగించే దోషులను అంతం చేయడం సరైనదే. కానీ, ఏ పాపమూ తెలియని సాధు స్వభావులను ఇబ్బందులకు గురిచేయడం, కీర్తివంతులైన మంచి వారిని కష్టపెట్టడం ఏమాత్రం తగదు. మంచి-చెడుల మధ్య తేడా చూడకుండా అందరినీ ఒకేలా హింసించడం ఏ రకమైన న్యాయం అని కవి ప్రశ్నిస్తున్నారు.

"తే॥ జన్మ మిచ్చియు సౌఖ్యంబు జక్క నీక

ఇన్ని తిప్పలు బెట్టుచు మిన్న కుంటి
కాయ కష్టము చేసియు గడుపు చుండ
పట్టె డన్నము దొరకని బాధ లేల?"

భగవంతుడిని లేదా విధిని నిలువుదీస్తూ-"జన్మనిచ్చావు కానీ కనీస సుఖాన్ని ఇవ్వలేదు. ఇన్ని తిప్పలు పెడుతూ ఊరుకుంటున్నావు. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతున్నా పట్టెడన్నం కూడా దొరకని ఈ దౌర్భాగ్యపు స్థితి ఎందుకు?" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"తే॥ తల్లి బిడ్డల మధ్యన లొల్లి బెట్టి
రాత పోతల యాస్థిని రక్కి వేసి
అమ్మ నాన్నల పోషణావలను బెట్టి
ఇంటి నుండి వెడలగొట్టు టింత యేమి?"

తల్లిదండ్రులు, పిల్లల మధ్య గొడవలు పెట్టి, ఆస్తిపాస్తుల కోసం వారిని ముక్కలు చేసి, కన్నవారిని పోషించకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇంటి నుండి గెంటివేయడం లాంటి అమానుష కృత్యాలు ఎందుకు జరుగుతున్నాయి? అని సామాజిక అన్యాయాన్ని కవి ఎత్తిచూపుతున్నారు.

"తే॥ పరుల యభివృద్ధి గన లేని వార లెల్ల
నీతి వాక్యాల వల్లించి గోయి ద్రవ్వి
మట్టు బెట్టెడి కార్యాల గుట్టు విప్పి
తీవ్ర నేరాల దోషుల తీర్పు ఏది?"

పరుల ఎదుగుదలను చూసి ఓర్వలేక, పైకి నీతులు చెబుతూనే లోలోపల ఇతరులకు గోతులు తవ్వే వారు ఎందరో ఉన్నారు. అలాంటి కుట్రలు చేసే వారి రహస్యాలను బయటపెట్టి, తీవ్రమైన నేరాలు చేసే ఆ దోషులకు సరైన తీర్పు (శిక్ష) ఎప్పుడు లభిస్తుంది?

**ఆధార గ్రంథాలు:**

ఆధునిక తెలుగు కథ మనో విశ్లేషణ - బి. విజయ కుమార్.
కథాశిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య.

ISSN:3048-5908
Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

షేక్ ఖాజావలి వీడుకోలు కావ్యం - పరిచయం - శ్రీ లక్ష్మీ గణపతి ఆర్ట్ ప్రింటర్స్, బ్రాడీ పేట, గుంటూరు.